యువత డ్రగ్స్, మత్తుకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు!

యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ పై అవగాహన ర్యాలీ!

-డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే లక్ష్యం

-ఎస్సై శ్రావణ్ కుమార్

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూన్26 వాయిస్ టుడే: యువత డ్రగ్స్ కు బానిసలై తమ విలువైన జీవితాన్ని కోల్పోవద్దని డ్రగ్స్ సహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం యాంటీ డ్రగ్స్ డే లో భాగంగా విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, చక్కటి విద్యా భ్యాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గంజాయి రహిత సమాజం మనందరిబాధ్యత అని డ్రగ్స్‌కి నో చెప్పండి ఆరోగ్యమే అసలైన సంపద వంటి ఫ్లకార్డ్స్, నినాదాలు చేశారు.డ్రగ్స్,గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలు,యువతకు పిలుపునిచ్చారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం క్షీణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించిన విక్రయించిన తరలించిన తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేణుగోపాల్, ఎఎస్ఐ మధుకర్, పోలీస్ సిబ్బందితోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు బానిస కావొద్దు ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు: మోకిల సీఐ వీరబాబు గౌడ్

చేవెళ్ల... జూన్ 26(వాయిస్ టుడే) శంకర్ పల్లి మండలం ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మోకిల సీఐ వీరబాబు గౌడ్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యోరో ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అనర్థాలపై స్కూళ్ళు, కాలేజీలలో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ అవేర్ నెస్ వీక్ 2025"నువీక్ 2025"ను మోకిల పోలీసులు గురువారం శంకర్ పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామపంచాయతీ, కొండకల్ ప్రభుత్వ పాఠశాల, గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ లలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్, స్లోగన్ రైటింగ్ కాంపిటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కాంపిటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పోలీసులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు గౌడ్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్, తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో క్రైమ్ సిఐ సమరం రెడ్డి, ఎస్సైలు కోటేశ్వరరావు, పద్మ, ఉపాధ్యాయులు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రమేష్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-26 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా వనపర్తి జిల్లా మీర్ పేట్ నుండి వచ్చిన తిప్పరాజు రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.మేనేజర్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించి సంతకాలు సేకరించారు. గతంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మహమ్మద్ నియాజ్ బదిలీపై వెళ్లడంతో మీర్ పేట్ నుండి వచ్చిన రమేష్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, గతంలో మీరు పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై సుల్తానాబాద్ మున్సిపల్ లో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ప్రత్యేక అధికారిని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ల సహకారంతో మున్సిపల్ లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..

గౌడ సొసైటీ అధ్యక్షుల్ని మొహరం పండుగకు ఆహ్వానించిన ముజావర్ షేక్ సైదా

హుజూర్ నగర్ జూన్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణం లో జరిగే మొహరం (పీర్ల పండుగ) కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని హుజూర్ నగర్ నియోజకవర్గ గౌడ్ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ కి మరియు గౌడ సొసైటీ కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రికను ముజవార్ షేక్ సైధా అందించడం జరిగింది ..అనంతరం గౌడ సొసైటీ అధ్యక్షులు పీర్ల పండుగ ను ఉద్దేశించి మాట్లాడుతూ 28 వ తేదిన 3 వ షరగత్ లో మొట్టమొదటగా చందమామ పీర్ ను తీయటం జరుగుతుందని కావున ప్రతి ఒక గౌడ్ సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొనీ విజయవంతం చేయాల్సిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాల బోయిన .సత్యనారాయణ గౌడ్, దొంతగాని వెంకటేష్ గౌడ్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు గౌడ్, బంటు నరసయ్య గౌడ్, చన్నగాని సైదులు గౌడ్ , వల్లపుదాసు శ్రీను గౌడ్ , గండు పరశురాముల గౌడ్, వల్లపుదాసు పాండు గౌడ్ గీత కార్మికులు పాల్గొన్నారు....

అన్నింటా విఫలమైన కాంగ్రెస్ రేవంత్ సర్కార్

రైతు బందును రైతులకు 3 సార్లు ఎగగొట్టినందుకా రైతు బందు సంబురాలు...

హుజూర్ నగర్ జూన్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ పట్టణ లో గురువారం నాడు మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ సందర్భంగా రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా కింద సంవత్సరానికి ఒక ఎకరానికి 15000 రూపాయలు ఇస్తానని ఇప్పుడు కేవలం 12000 రూపాయలు ఇస్తునందుకా లేదా 3 సార్లు రైతు బందు ఇవ్వనందుకా ఈ రైతు బందు సంబరాలు అని , అనాడు కెసిఆర్ పెండింగ్ ప్రాజెక్ట్ లను రన్నింగ్ ప్రాజెక్ట్ లు గా మారిస్తే,ఈ రేవంత్ మాత్రం రన్నింగ్ ప్రాజెక్ట్ లను పెండింగ్ ప్రాజెక్ట్ లుగా మారుస్తున్నారని ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నింట విఫలం అయింది అని రాబోవు రోజులలో రేవంత్ ప్రభుత్వానికి రైతులు మరియు సబండ వర్గ ప్రజలు స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓట్లు వేయరని అని లక్ష మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కాదు ముందుగా ఎలక్షన్ లో మహిళలకు ఇచ్చిన నెలకు 2500 రూపాయల హామీని వెంటనే విడుదల చేయాలనీ, అదేవిదంగా ఉద్యమకారులకు ఇచ్చిన 250 చ. ఘజాల ,ఇళ్ల స్థల హామీని వెంటనే అములు చేయాలనీ, ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మలిదశ ఉద్యమ నాయకులు దొడ్డ నర్సింహా రావు, న్యాయవాది నగేష్ రాథోడ్,ముల్కలపల్లి రాంబాబు,కోలా శ్రీనివాస్ గౌడ్,శీలం వెంకీ, గోబ్బి రాము,మేరీగా సాయి, హన్ను బాయ్, అజయ్ కుమార్‌లి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

హుజూర్ నగర్ జూన్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి) పారిశుద్ధ్య కార్మికుల మెరుగైన ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హుజూర్ నగర్ పురపాలక సంఘం వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా టౌన్ హాల్ నందు మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి మరియు సిబ్బందికి లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులచే హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమైందని వారి ఆరోగ్యం పట్ల మున్సిపల్ శాఖ తీసుకుంటున్నటువంటి చర్యలు హర్షించదగిన వన్నారు. గురువారం రోజు 96 మంది మున్సిపల్ సిబ్బంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షల తో పాటు 45 మందికి థైరాయిడ్, కిడ్నీ మరియు కొలెస్ట్రాల్ ఇతర పరీక్షల నిమిత్తం సూర్యాపేట టీ హబ్ కు పంపినట్లు తెలిపారు.హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దోమల నివారణ, డ్రై డే కార్యక్రమాల్లో అనుక్షణం సహకరిస్తున్న లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ . వేణుగోపాల్, డాక్టర్. యశ్వంత్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సుమిత్ర, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివకుమార్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాసు, విజయ శ్రీ, ప్రశాంతి, వరలక్ష్మి ఆశా కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేసిన భీమ్ భరత్

చేవెళ్ల.. జూన్ 26(వాయిస్ టుడే) చేవెళ్ల మండలం తంగడ పల్లీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ఆయా గ్రామ సీనియర్ నాయకులు దాతలు శ్రీకాంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు అందిస్తున్నా. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మండల విద్యాధికారి , హెడ్ మాస్టర్ , ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు , మరియు ఉపాధ్యాయులు , దాతలు అయిన శ్రీకాంత్ రెడ్డి అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , మండల విద్యాధికారి పురం దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గోపాల్ స్కూల్ బ్యాగ్ నోట్ బుక్స్ దాత ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి , తలారం హెచ్ఎం రాజశేఖర్ , గయాస్, శ్రీనివాస్ రెడ్డి ఆసిఫ్ రాజేందర్ రెడ్డి , ఫయాజ్ , రాఘవేందర్ ఉస్మాన్ ఆరిఫ్ , పాఠశాల ఉపాధ్యాయులు, అనసూయ , రామచంద్రయ్య, మోహన్ గ్రామస్తుల, గ్రామ కార్యదర్శి శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు....

పవర్ ప్లాంట్ 3ఇంక్లైన్ వద్ద సోలార్ మోడల్ హౌస్ ను ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 26బీ గురువారం సింగరేణి కొత్తగూడెం ఏరియా 10.5 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ 3 ఇంక్లైన్ వద్ద నూతనంగా నిర్మించిన సోలార్ మోడల్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు డైరెక్టర్ (ఈ%డ%ఎం) ఎల్.వి సూర్యనారాయణ డైరెక్టర్(ఆపరేషన్స్) కే.వెంకటేశ్వర్లు డైరెక్టర్(ప్లానింగ్ %డ% ప్రాజెక్ట్) చేతుల మీదుగా మోడల్ హౌస్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ %డ%ఎం) మాట్లాడుతూ ఈ సోలార్ మోడల్ హౌస్ ను దాదాపు 37 లక్షల వ్యయం తో నిర్మించామని ఈ హౌస్ లో నిర్మించుటకు ముఖ్య కారణం ముఖ్య కారణం సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ ఎక్కడెక్కడ ఉన్నాయి వాటి విస్తీర్ణం అలాగే వాటి వివరాలను తెలియజేయగలరు హౌస్ నందు ఆర్జి. 3 ఓసి ఓబి డంపు పై ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్లాంట్ అలాగే ఎస్టిపిపి నందు ఐదు మెగా వాట్స్ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ అలాగే నూతనంగా నిర్మించబోతున్న 22.5 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్రాజెక్ట్ వివరాలను పూర్తిగా విశ్లేషించుటకు అనువుగా ఉండేలా ఈ నిర్మాణాన్ని చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ల తో పాటు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలేం రాజు, జిఎం(ఈ %డ%ఎం) సోలార్ ఎనర్జీ జి.ఎస్.జానకి రామ్, జిఎం(ఈ %డ%ఎం) వర్క్ షాప్ %డ% ఎనర్జీ మేనేజ్మెంట్ పి. ఫిటజ్గెరాల్డ్ జేసురత్నం, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి జక్కుల గట్టయ్య, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేందర్ బాబు, ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఈ%డ%ఎం) ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, ఇతర విభాగాల అధిపతులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చదువుతోనే దేశాభివృద్ధి

కేసరపల్లి ఉపసర్పంచ్ జాస్తి శ్రీదర్ బాబు

కృష్ణా జిల్లా(గన్నవరం): గ్రామీణ ప్రాంతంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడంలో దాతలసాయం కీలకంగా మారిందని కేసర పల్లి ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు(చిన్ని) అన్నారు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయి ఎనిమిదో ర్యాంకు సాధించిన గన్నవరం నియోజకవర్గానికి చెందిన తోట కుసుమ ప్రియకు కేసరపల్లి పెట్రోల్ బంక్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో కుసుమ ప్రియను సత్కరించి తన వంతు సహాయంగా ఉన్నత చదువులు చదువుకోవటానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం శ్రీధర్ బాబు(చిన్ని) చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువును పేద విద్యార్థులు వజ్రాయుధంగా తీసుకోవాలని చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని సూచించారు నిరక్షరాస్యత రూపుమాపటానికి ప్రభుత్వం అధికార యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని కొనియాడారు. దాతలు తమ సహకారాన్ని ఇంకా ఎక్కువగా అందించాలని కోరారు కేసరపల్లి గ్రామంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కుసుమ ప్రియ జీవితంలో మంచి ఉన్నత శిఖరాలు సాధించాలని సాధించాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సొంటి కిషోర్ బాబు, ప్రముఖ న్యాయవాది సొంటి వీరబాబు, చిన్ని యువసేన నాయకులు బోయపాటి తారక రామారావు, %ఎ%రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పై ఆధిపత్య కోసం సామ్రాజవాదుల యుద్ధం

(కృష్ణా జిల్లా)గన్నవరం :సహజ వనరులు ఆదిపత్యం కోసం సామ్రాజవాదుల యుద్ధం అని భారత కమ్యూని పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడ్డం కోటేశ్వరరావు అన్నారు.గురువారం గన్నవరం సిపిఐ కార్యాలయంలో గన్నవరం సిపిఐ నియోజకవర్గ సమితి 25వ మహాసభ సీనుయర్ కామ్రేడ్ ఎట్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గన్నవరం ప్రాంతంలో కమ్యూనిస్టులు ఎక్కువ మంది అమరులయ్యారని వారీ త్యాగాలు ప్రతి ఒక్కరు గుర్తించుకొని వారి ఆశయాల కోసం పనిచేయాలని కోరారు.మొదటిసారి పేదలకు భూ పోరాటం ద్వార పేదలకు భూములు పంచింది భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు మిగిలిన భూములను పంచేందుకు భూ పోరాటాలు చేయవలసిన అవసరం ఉంది అన్నారు పార్టీ బలోపేతానికి యువకులు ముందుకు రావాలని సూచించారు యువత పార్టీకి వెన్ను ముఖ అన్నారు. సహజ వనరుల దోపిడీ కోసం అమెరికా ఆదిపత్యం కోసం ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం చేయూస్తుందని విమర్శించారు.. జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి దేశంలో నిర్బంధ పాలన సాగిస్తుందని విమర్శించారు మణిపూర్ల లో అల్లరిలో సృష్టించింది బిజెపి అని అల్లర్లను ఆపటానికి ఒకసారి కూడా ప్రధాని వెళ్లలేదని విమర్శించారు. ఆపరేషన్ సింధూర ప్రధాని మోడీ విజయం చెప్పుకుంటూ సిగ్గుగా ఉంది అన్నారు. ఆపరేషన్ సింధూర అది సైనికుల విజయం అని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు చేసిన మంచి పని ప్రచారం చేయనీయట్లేదని అదే ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం చేస్తే ఎల్లో మీడియా జగన్ వైసిపి పార్టీ సాక్షి మీడియా ప్రచారం చేస్తున్నాయి గాని కమ్యూనిస్టులు చేసే పని గుర్తించటం లేదని అన్నారు. దేశంలోపరిపాలన ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం జరగడం లేదని దేశంలో ధరలు పెరిగి పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు పట్టించుకోవట్లేదు అని అన్నారు. బిజెపి పాలనలో రు 60 పెట్రోలు నుండి 400 రూపాయల లీటర్ అయినా ఆశ్చర్యపోవాల్సిన ఉందాన్నారు.గన్నవరం విమానాశ్రయని అంతర్జాతీయ విమాన ఆశ్రయని కట్టి అమరావతి లో 44వేల ఎకరాలు తీసుకుని అంతర్జాతీయ విమానాశ్రం కట్టటమేమిటి అని గన్నవరం విమానాశ్రయం పరిస్థి ఏమిటి అని ప్రశ్నించారు...గతంలో జగన్ ఇపుడు చంద్రబాబు యువకులతో మద్యం తాగిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు మాటమీద నిలబడటంలేదని విమర్శించారు. సియం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలనీ అన్నారు. పేదలకు పట్టణంలో 2 సెంట్లు గ్రామంలో 3 సెంట్లు పంపిణి చెయ్యాలని డిమేండ్ చేసారు. గ్రామంలో పార్టీ బలోపేతంకోసం పార్టీ కార్యదర్సులు కృషి చెయ్యాలని కోరారు. జూలై 8,9 తేదీలో గన్నవరంలో జరిగే జిల్లా మహాసభ ను జయప్రదం చెయ్యాలని కోరారు.